# పాఠశాల విద్య, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు.

## కమీషనర్ మరియు సంచాలకుల ఉత్తర్వులు

ఉత్తర్వు సంఖ్య: **[redacted]1/71/Planning-1/2014** తేదీ: 30.08.2014

విషయం : తెలంగాణ రాష్ట్రం, పాఠశాల విద్య - ఆర్.టి.ఇ, 2009 - పాఠశాల సమయం, పనివేళలు, కాలాంశాలు, సబ్జక్టువారీ భారత్వం - ప్రభుత్వ ఉత్తర్వులను అందజేయడం గురించి మరియు వాటి అమలు గురించి.

సందర్భం : ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 3, పాఠశాల విద్య (సేవలు-1) విభాగం, తేది. 27.08.2014

× × ×

పై విషయం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు జిల్లా విద్యాధికారులందరికి తెలియజేయునది ఏమనగా, పై సందర్భం అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల సమయం, పనివేళలు, కాలాంశాలు, సబ్జక్టువారీ భారత్వంపై ఉత్తర్వులను జారీ చేశారు.

మన రాష్ట్రంలో 2010 ఏప్రిల్ నుండి నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009 అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం పిల్లలందరూ గుణాత్మక విద్యను పొందాలి. ఇందుకోసం SCERT, AP ని రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరమైన అధీకృత సంస్థగా గుర్తించి సెక్షన్ **29లోని సబ్ సెక్షన్-1, 2 అంశాలను మరియు సెక్షన్30లోని సబ్ సెక్షన్లు 1, 2 లోని అంశాలను అమలుపర్చుటకు** అవసరమైన అంశాలను చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం గుణాత్మక విద్యకు సంబంధించిన విద్యా ప్రణాళికలను, పాఠ్య ప్రణాళికలను, మూల్యాంకన విధానాలను నిర్ధారించాల్సి ఉంటుంది.

విద్యా ప్రణాళికలో భాగంగా చట్టంలోని షెడ్యూళ్లలో బడికి సంబంధించిన నియమాలు, ప్రామాణికాలు ఉన్నాయి. వీటి ప్రకారం ఉపాధ్యాయుల సంఖ్య, భవనం, వసతి సౌకర్యాలతోపాటు, పాఠశాల పనిదినాలు, బోధనా గంటలను అమలుపరచాల్సి ఉంటుంది.

- ఆర్.టి.ఇ చట్టం ప్రకారం ఒక విద్యా సంవత్సరంలో **ప్రాథమిక పాఠశాలలో సంవత్సరానికి 800 బోధనా గంటలు** ఉండాలి. అట్లే **6 నుంచి 8వ తరగతి వరకు ఒక విద్యా సంవత్సరంలో 1000 బోధనా గంటలు ఉండాలి.** అనగా పిల్లలు ఆయా సబ్జక్టులను నేర్చుకోవడానికి అవసరమైన బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకు సంబంధించిన సమయంగా ఈ '**బోధనా గంటలను**' భావించాల్సి ఉంటుంది.
- ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి **ఉపాధ్యాయుడు, ఒక వారంలో బోధనకు కనీసం 45 గంటలతో పాటు తయారీకి అదనపు గంటలు పని చేయాల్సి** ఉంటుంది.

**ప్రస్తుత పని గంటలు:**

- ప్రాథమిక పాఠశాలలు ప్రస్తుతం **భోజన విరామం, స్వల్ప విరామంతో కలిపి రోజుకు 6.35 గంటలు** పనిచేస్తున్నాయి. **(సమయం 9.00 నుండి 3.35 వరకు).**
- ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రస్తుతం **భోజన విరామం, స్వల్ప విరామంతో కలిపి రోజుకు 7.00 గంటలు** పనిచేస్తున్నాయి. **(సమయం 9.00 నుండి 4.00 వరకు).**
- ఉన్నత పాఠశాలలు ప్రస్తుతం భోజన విరామం, స్వల్ప విరామంతో కలిపి రోజుకు **7.00 గంటలు** పనిచేస్తున్నాయి. **(సమయం 9.45 నుండి 4.45 వరకు).**

- ఈ సమయం మొత్తం కూడా పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలకే వినియోగించాల్సి ఉండగా ఈ మొత్తం సమయాన్ని ఎక్కువ పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణకే వినియోగిస్తున్నారు.

- ఆర్.టి.ఇ చట్టం ప్రకారం **ఉపాధ్యాయులు వారానికి 45 గంటలు అనగా ఒకరోజుకు 7.30 గంటలు** పని చేయాలి. అట్లే అదనపు సమయంలో బోధించాల్సిన అంశాల గురించి తయారీ (preparation)కి వెచ్చించాల్సి ఉంటుంది.

- ప్రతి ఉపాధ్యాయుడు సెక్షన్ 24లోని సబ్ సెక్షన్ 1 ప్రకారం విధులను నిర్వర్తించాలి. అనగా సకాలంలో బడికి హాజరు కావడం, సమయ పాలన పాటించడం, నిర్ధారించిన పాఠ్యాంశాలు సకాలంలో పూర్తి చేయడం, శిశు కేంద్రంగా వారికి అనువైన విధానాలతో అనగా కృత్యాలు, పరిశోధనలు, ప్రాజెక్టు పనుల వంటి అర్థవంతమైన కార్యకలాపాలతో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం, పిల్లలు జ్ఞానాన్ని అర్థం చేసుకున్న విధానం మరియు అన్వయించే సామర్థ్యాలపై నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది.

- పిల్లలు నేర్చుకొనే సామర్థ్యాన్ని అంచనా వేసి అవసరమైతే **అభ్యసనంలో వెనుకబడిన పిల్లలకు ప్రత్యామ్నాయ బోధనను (Remedial teaching)** నిర్వహించాల్సి ఉంటుంది. పిల్లల ప్రగతిని మాసవారీగా పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారితో పంచుకోవాల్సి ఉంటుంది.

- అట్లే పాఠశాల పనివేళల్లోనే ఉపాధ్యాయుల సమక్షంలో పిల్లలు ఆయా సబ్జెక్టుల్లో అభ్యాసం పొందడానికి, తమకు అర్థంకాని అంశాల గురించి అడిగి తెలుసుకోవడానికి సమయాన్ని కేటాయించాల్సి ఉంటుంది.

- పిల్లలపై ఉండే ఒత్తిడిని, ఇంటిపని భారాన్ని తగ్గించడానికి పాఠశాలలోనే వీటిని పూర్తి చేయాల్సి ఉంటుంది.

- గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయాధారిత పనులకు వెళ్లడం, కూలీ పనులు చేయడం, ఇతర వృత్తి పనుల్లో నిమగ్నమై ఉంటారు. కాబట్టి **ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలు 3.30 గంటలకే పాఠశాలను వదలి వెళ్లడం ద్వారా వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది.**

- పాఠశాల సమయం పూర్తిగా పిల్లలకు సంబంధించినది. ఈ సమయం మొత్తం పిల్లలు నేర్చుకోవడానికి వినియోగించబడాలి. ఈ సమయంలో నోటుపుస్తకాలు దిద్దడం, రికార్డులు రాయడం, ఇతర పరిపాలనా పనులు చేయడం సరైంది కాదు. వీటి వల్ల పిల్లల యొక్క నేర్చుకొనే సమయం వృథాగా మారుతుంది. కాబట్టి, ఆర్.టి.ఇ-2009లోని షెడ్యూల్ ప్రకారం ఈ పనులను పాఠశాల కంటే ముందు లేదా పాఠశాల అనంతరం కానీ చేసుకోవాలి. అట్లే పిల్లలను గైడ్లు, ప్రశ్నల బ్యాంకులు, స్టడీ మెటీరియళ్లు మొదలగు వాటిని చూసి నోటుబుక్కుల్లో రాసుకోమనడం సరైంది కాదు. కాబట్టి పాఠశాల సమయం పూర్తిగా పిల్లలు నేర్చుకోవడానికి అనగా ఉపాధ్యాయులతో చర్చించడం, కృత్యాలలో పాల్గొనడం, ప్రయోగాలు, పట నైపుణ్యాలు, గ్రంథాలయ పుస్తక పఠనం వంటి అభ్యసనా ప్రక్రియలకు, ప్రత్యామ్నాయ బోధనకు సమయం అర్థవంతంగా వినియోగించబడాలి.

- ఈ కార్యకలాపాలు అనగా ఉపాధ్యాయులు, బోధనకు తయారు కావడం, పిల్లల నోటుపుస్తకాలు, ప్రాజెక్టు పనులు, రాత పనులు, జవాబు పత్రాల వంటి వాటిని మూల్యాంకనం చేయడం, పిల్లల ప్రగతి గురించి తల్లిదండ్రులతో చర్చించడం, సమావేశాలు నిర్వహించడం, చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యామ్నాయ బోధన నిర్వహించడానికి **ప్రస్తుతం ఉన్న పాఠశాల సమయాన్ని RTE-2009 చట్టం ప్రకారం సవరించాల్సి ఉంటుంది.**

ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని పాఠశాలల పనివేళలను సవరించారు.

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం పాఠశాలల పనివేళలను అమలుపరచాలి. పైన తెలిపిన విధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బాధ్యతలను కేటాయించాలి. పాఠ్య, సహపాఠ్య విషయాలను వాటికి కేటాయించిన భారత్వం ప్రకారం కార్యక్రమాలు అమలు జరిగేలా చూడాలి. మాసవారీగా నిర్వహించే సమీక్షాసమావేశాలలో వీటిని సమీక్షించాలి. వివిధ సబ్జక్టులలో బోధనాభ్యసన ప్రక్రియలతోపాటు పిల్లల వెనుకబాటుతనాన్ని గుర్తించి, వాటికి సంబంధించిన ప్రత్యామ్నాయ బోధనను కూడా నిర్వహించడానికి అవకాశం ఏర్పడింది. **నిర్మాణాత్మక మూల్యాంకనానికి సంబంధించిన వివిధ విషయాలను అమలుపరచడానికి అనుగుణంగా మారిన పనివేళలు, కాలాంశాలు అనుకూలంగా ఉన్నాయి. పిల్లలతో సొంతంగా రాయించడం, పుస్తక పఠనం చేయించి నివేదికలు రాయించడం, ప్రయోగాల నిర్వహణ అనంతరం ల్యాబ్ రికార్డు రాయించడం, సమకాలీన సంఘటనల గురించి నివేదికలు రాయడం మొదలగునవి పాఠశాలలోనే పిల్లలతో చేయించడానికి వీలుగా పనివేళలు, కాలాంశాలు ఉన్నాయి. కాబట్టి, ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలోని అంశాలను ఇంటిపనిగా ఇవ్వరాదు. పిల్లలు** ఇంటి వద్ద చదుకోవడం, చదివిన అంశాల గురించి ఆలోచించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కావున ఉపాధ్యాయులు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడేవిధంగా పాఠశాలల్లోనే వివిధ కార్యక్రమాలను పనివేళలు, కాలాంశాల ప్రకారం నిర్వహించాలి.

ఈ ఉత్తర్వులను జిల్లాలోని అన్ని యాజమాన్యాలు (ప్రభుత్వ, ప్రైవేట్, గుర్తింపు పొందిన, మున్సిపల్, సంక్షేమశాఖ, పంచాయతీరాజ్ ఆధీనంలోని పాఠశాలల్లో వెంటనే అమలు చేయాలి. కావున, ఈ ఉత్వర్వుల ప్రతిని ఇందువెంట జతచేయనైనది. వీటిని యథాతథంగా వెంటనే అమలుపరచేలా చూడాలని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు జిల్లా విద్యాధికారులందరిని కోరనైనది. ఈ ఉత్వర్వులను ఉల్లంఘించిన పాఠశాలలు/ యాజమాన్యాలపై, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారు.

గమనిక: అనుబంధంలో ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 3, తేది. 27.08.2014 జతచేయనైనది.

**కమీషనర్ మరియు సంచాలకులు**
**పాఠశాల విద్య**
**తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాదు.**

దీని ప్రతులు

ప్రాంతీయ సంయుక్త సంచాలకులు,